బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్

యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తుర్కపల్లిలో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి

ఆలేరు పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ జాతీయ జెండాతోపాటు బీఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన దృశ్యం

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు

బీబీనగర్ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

యాదగిరిగుట్టలో తెలంగాణతల్లికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

రాష్ట్ర అవతరణ సంబురాలు

యాదాద్రి జిల్లాలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం జిల్లాల్లోని మండలాలతోపాటు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, బీఆర్ఎస్‌పార్టీ ఆఫీసుల్లో జాతీయ జెండాతోపాటు బీఆర్ఎస్‌పార్టీ జెండాలను పార్టీ శ్రేణులు ఆవిష్కరించి సంబురాలు జరుపుకున్నారు.

ఫక్కీర్‌గూడ, రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ మాజీ విప్ గొంగిడిసునీతామహేందర్‌రెడ్డి

అడ్డగూడూరులో తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు

రాజాపేటలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్

బీబీనగర్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ చేస్తున్న మండల తాహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

వలిగొండలో జాతీయ జెండాను ఎగురువేసి అమరవీరులకు నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

అడ్డగూడూరులో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి

జునైరా మహావీష్‌కు సైకిల్ బహుమతిగా అందించి సత్కరించిన కలెక్టర్ హనుమంతరావు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

పదిలో మండల టాపర్‌గా జునైరా మహావీష్

సంస్థాన్ నారాయణపురం, జూన్ 2: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న జునైరా మహావిష్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది. మండల టాపర్ గా నిలిచిన జునైరా మహావిష్ ను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి సైకిల్ ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా కూడా కష్టపడి చదువుకొని మండల టాపర్ గా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినికి అండగా ఉంటానని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont:9010925134, 8688689268.
NLG_329463

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

మాజీ మంత్రి హరీశ్ రావును కలిసిన నాయకుడు

హరీశ్‌రావును కలిసిన పుష్పగుచ్ఛం ఇస్తున్న బీఆర్ఎస్ మండల నాయకుడు ఆర్ల లింగస్వామి యాదవ్

భూదాన్ పోచంపల్లి, జూన్ 2 : రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును సోమవారం హైదరాబాదులో భూదాన్ పోచంపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు ఆర్ల లింగస్వామి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయ నను శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆర్ల వెంకటేష్ యాదవ్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుడు సాయం

ఆత్మకూరు(ఎం), జూన్ 2: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గట్టు అశోక్ రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు. అదే గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వర్కర్ ఉసిదంపల శివనారాయణగౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఇరుకుటుంబాల సభ్య లకు సోమవారం బీఆర్ఎస్ నాయకులైన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశర థగౌడ్ నిత్యవసర సరుకులను, వస్తువులను అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ సోష ల్‌మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్‌కుమార్, నాయకులు గరిదాస్ లిం గయ్య, ఎలిమినేటి వెంకటేశ్, మజ్జిగ నరేశ్ తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీఆర్ఎస్ కార్యకర్త గట్టు అశోక్‌కు నిత్యావసర సరుకులు అందజేస్తున్న గడ్డం దశరథగౌడ్

తెలంగాణ ఉద్యమకారుల మండల నూతన కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి, జూన్ 2 : మలిదశ తెలంగాణ ఉద్యమకారుల పోచంపల్లి మండల నూతన కమిటీని సోమవారం పట్టణ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జింకల యాదగిరి, గౌరవ అధ్యక్షుడిగా బైరు రామాంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులుగా చింతల రామకృష్ణ, పోన మోని శ్రీశైలం , మండల ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బాలనరసింహ , సహాయ కార్యదర్శిగా ముసునూరు యాదగిరి, పెద్దల శేఖర్, కోశాధికారిగా చింతకింది కిరణ్ , గౌరవ సలహాదారులుగా దుర్గం నరేష్, తంతరపల్లి వెంకటేష్, అధికార ప్రతినిధులుగా కందాల రఘుమారెడ్డి, గౌరవ సభ్యులుగా కొంక లక్ష్మీనారాయణ, సీత శ్రావణ్, సింగనబోయిన సత్యనారాయణ, సురికంటి రంగారెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, అయిత రాజు భిక్షపతి తదితరులు ఎన్నికయ్యారు.

సింగారంలో పూరిగుడిసె దగ్ధం

ఆత్మకూరు(ఎం), జూన్ 2: మండలంలోని సింగారంలో దళిత నిరుపేద కుటుంబానికి చెందిన మందుల వెంకటయ్య నివసిస్తున్న పూరిగుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. గుడిసెలో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్‌తో గుడిసెలో ఉన్న నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, దుస్తులు నగదుతో పాటు సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనాస్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి సంబంధించిన అధికారులకు నివేదిక అందజేశారు.

దగ్ధమైన పూరి గుడిసె

వెంటకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్రస్వామి, మండల నాయకులు లింగస్వామి సంబంధిత అధికారులను కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీ షాపు దగ్ధం

ఆలేరురూరల్, జూన్ 2: షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీషాపు దగ్ధమైన ఘటన ఆదివారం రాత్రి మండలంలోని కొలనుపాకలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మామిడాల సుమన్ రోడ్డు పక్కన డబ్బా నిర్మించుకుని అందులో బట్టలు పెట్టుకుని రోజువారీగానే ఆదివారం సాయంత్రం ఇస్త్రీ చేసి ఇంటికి వెళ్లగా రాత్రి 8గంటల సమయంలో గాలిదుమారాలు రావడంతో షాపుపైన ఉన్న వైర్లు ఒకదానికి ఒకటి తాకి షార్ట్‌సర్క్యూట్ కావడంతో డబ్బాలో ఉన్న బట్టలు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.3లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.


కొలనుపాకలో దగ్ధమైన ఇస్త్రీషాప్

అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై అసంతృప్తి

భువనగిరి అర్బన్, జూన్ 2 : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర అమరవీరుల కుటుంబాల కమిటీ జిల్లా కన్వీనర్ బర్రె సుదర్శన్, కో- కన్వీనర్ కొడారి వెంకటేష్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవిర్భావ ఉత్సవ వేడుకల్లో తెలంగాణ సిద్ధాంతకర్త, మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి కొత్తపల్లి జయశంకర్ సార్ ఫొటోను ఉత్సవాల్లో ఏర్పాటు చేయకపోవడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన, అమరవీరుల కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులను గౌరవించకపోవడం విచారకరమని అన్నారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే విద్యార్థులు ఎండలో ప్రదర్శనలు చేయడం అసంతృప్తి కలిగించిందని తెలిపారు.

చింతకిందికి సన్మానం

ఆలేరు టౌన్, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల గద్దర్ అవార్డుకు ఎంపికైన మల్లేశం సినిమా, ఆలేరు ముద్దుబిడ్డ, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశంను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన జింకపిల్లను వైద్య శిబిరానికి తరలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

జింకపిల్లను రక్షించిన రైతులు

తుర్కపల్లి, జూన్ 2 : ప్రమాదవశాత్తు బావిలో పడిన జింక పిల్లను స్థానిక రైతులు రక్షించి అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఈ సంఘటన మండలంలోని చిన్నలక్ష్మాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు సింగిరెడ్డి బాల్‌రెడ్డి, వ్యవసాయబావి అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉంది. మేత కోసం వచ్చిన జింకపిల్ల ప్రమాదవశాత్తు బావిలో జారిపడింది. అది గమనించిన చుట్టు ప్రక్కల రైతులు దానిని బావిలోంచి వెలికితీసి అటవీశాఖ అధికారులకు అప్పగించారు. అదికారులు మండల కేంద్రంలోని పశువైద్యశాలకు తరలించి జింకపిల్లకు చికిత్స అందించారు. ప్రస్తుతం జింక పిల్ల ఆరోగ్యంగానే ఉందని దానిని తిరిగి శ్రీనివాసపురం అడవిలో వదిలివేయనున్నట్లు డీప్యూటీరేంజ్ ఆఫీసర్ హుస్సేన్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు తెలిపారు.

నాటి ఉద్యమ గుర్తులు నేటికీ ఆదర్శం

ఆత్మకూరు(ఎం),జూన్2: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన ఉద్యమంలో భాగంగా ఆత్మకూరు(ఎం) మండలంలో జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సాధన కోసం తీరొక్క ఉద్యమాన్ని చేపట్టారు. అందులో భాగంగా 2011 సెప్టెంబర్ 20న తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనాటి తెలంగాణ ఉద్యమకారులు సోమవారం నిర్వహించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ స్ఫూర్తిదాయకం మన్నారు.